AP 4PG 24 11 2025 MONDAY qxp_Layout 1 24-11-2025 06:57 AM Page 2



## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి




రాయదుర్గం, నవంబర్ 23 (అనంత ప్రభ)
ఆదివారం రాయదుర్గం మండల పరిధిలోని మెచ్చిరి గ్రామ వాస్తవ్యులు అచ్చిరెడ్డి గారి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం లో ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన రాయదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు వైసీపీ రాష్ట్ర జాయింట్ సెకరేట్రి,శ్రీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఈ కార్యక్రమం స్థానికులు సర్పంచ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కనకదాస్ 538 జయంతి వేడుకలు



ఉరవకొండ, నవంబర్ 23 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం,లత్తవరం గ్రామంలో కురుబ సంఘం తరపున వారి ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు 538 జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప , తదితరులు హాజరయ్యారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, నవంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం వరదాయ పల్లె గంగిరెడ్డి వెంకట శివారెడ్డి ప్రధమ పుత్రిక వివాహ ఆహ్వానం మేరకు హాజరై ఏఎన్ఆర్ కళ్యాణ మండపంలో నూతన వధూవరులు అపర్ణ, రవీంద్రారెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బాణా నాగేశ్వర్ రెడ్డి ఆయనతోపాటు జిల్లా సమాచార హక్కు ఉపాధ్యక్షులు ఎన్ఎండి ఎస్ ఎస్ గౌరవాధ్యక్షులు కోటిగంటి నబి రసూల్






## మీ డబ్బు.. మీ హక్కుపై అవగాహన కల్పించండి

పుట్టపర్తి, నవంబర్ 24 (అనంత ప్రభ)
భగవాన్ కృపాకటాక్షాల సాక్షిగా, ఈ పుణ్యసాయంత్రం హిల్ వ్యూ స్టేడియం లో ఘనమైన వేదఘోషలతో ఆరంభమైంది. అనంత భక్తాభిష్టాలతో సాగిన పవిత్ర ఝూలా మహోత్సవం భగవంతుని దివ్య సన్నిధిని పరవశంగా అనుభవింపజేసింది.

తరువాత ప్రారంభమైన సాంస్కృతిక సమర్పణ "ది ఈటర్నల్ సింఫనీ ఆఫ్ సెల్ఫ్‌లెస్ లవ్" హృదయాలను హరిస్తూ ఒక అద్భుత సంగీతయాత్రగా పరిణమించింది. వందకు పైగా ప్రఖ్యాత కళాకారులు అల్లిన ఈ విశ్వ సంగీత సమర్పణలో ప్రసిద్ధ ప్రాగ్ ఫిల్హార్మోనిక్ ఆర్కెస్ట్రా, భారతీయ సంగీత మహానుభావులు పద్మభూషణ్ పండిట్ అజయ్ చక్రవర్తి గారు, శ్రీమతి కౌశికీ చక్రవర్తి గారు, వాద్యవిద్వాన్ నవీన్ గారి వేణుగానం, అలాగే శ్రీ సత్య సాయి ఉన్నత విద్యా సంస్థ విద్యార్థులు మరియు సత్య సాయి సేవా సంస్థల యువతుఅందరూ కలిసి స్వామి ప్రసాదించిన విశ్వ ప్రేమ సందేశాన్ని సంగీతరూపంలో సుశ్రావ్యంగా ప్రతిధ్వనింపజేశారు.

## 2004 విద్యార్థులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



శింగనమల, నవంబర్ 23 (అనంత ప్రభ)
సింగనమల మండలం వెస్ట్ నరసాపురం గ్రామంలో రెండు నెలల క్రితం ఆరోగ్య సమస్యతో బాధపడుతూ చనిపోయిన లక్ష్మీదేవి అనే మహిళకు తనతో పాటు చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు విద్యార్థినిలు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం లక్ష్మీదేవి తో పాటు చదువుకున్న విద్యార్థులు లక్ష్మీదేవి మరణించడం ఎంతో బాధాకరమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఐదు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం లక్ష్మీదేవి కుటుంబానికి ఆర్థికంగా అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు
నరసాపురం గ్రామంలో పలువురు గ్రామస్తులు తోటి విద్యార్థులు లక్ష్మీదేవి కుటుంబాన్ని ఆదుకున్నందుకు విద్యార్థిని విద్యార్థులు స్నేహభావాలతో ఇలానే కలిసిమెలిసి ఉండాలని గ్రామస్తులు ప్రసంచలు కురిపించారు.
ఈ సందర్భంగా వెస్ట్ నరసాపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి తో కలిసి చదువుకున్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనతో పాటు చదువుకున్న మిత్రులు అందరూ ఆర్థిక సహాయం చేయడం వల్ల ఈరోజు లక్ష్మీదేవి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఉందా చేసినట్లు తెలిపారు. చదువులోనూ పనితీరులోనూ చాలా చురుగ్గా ఉండే లక్ష్మీదేవి మరణించడం చాలా బాధాకరమని 2004 పదో తరగతి తమ బాధని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లక్ష్మీదేవి పిల్లలకు అండగా ఉంటామని తెలిపారు

## పెళ్లికి హాజరైన పలువురు ప్రముఖులు.



ఉరవకొండ, నవంబర్ 23 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కరణం పుష్పావతి భీమరెడ్డి పుత్రసమానులు,వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమరెడ్డి తమ్ముడు కరణం ప్రభాకర్ రెడ్డి తనయుడు కరణం మనీష్ ప్రభాకర్ రెడ్డి వెడ్స్ నక్షత్రాల వివాహం ఆదివారం గుంతకల్ పట్టణంలోని హనుమాన్ సర్కిల్ సమీపాన ఉన్న పీఎంఆర్ కళ్యాణ మండపంలో వివాహం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యేలు విరుపాక్షి,జయరాం,మాజీ ఎమ్మెల్యేలు వై. విశ్వేశ్వర్ రెడ్డి,సాయిప్రసాద్ రెడ్డి,వెంకటరామిరెడ్డి,ఎమ్మెల్సీ శివరామిరెడ్డి,కోట్ల సుజాతమ్మ,వై. మధుసూదన్ రెడ్డి,నిఖిల్ రెడ్డి,నారాయణస్వామి,శ్రీనివాసులు,సీపీ వీరన్న,రూపునుగుడి లింగన్నతో పాటు వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పుట్టపర్తి విమానాశ్రయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



పుట్టపర్తి , నవంబర్ 23 (అనంత ప్రభ)
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టపర్తి విమానాశ్రయం లో ఆదివారం పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహకరించి శాలువతో సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్ ,కందుల దుర్గేష్ ,సవితమ్మ , మిత్ర మంత్రులు ,ఎంపీలు ,పార్థసారథి అంబికా లక్ష్మీనారాయణ, ,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ , కదిరి ఎమ్మెల్యే కందికుంట ,ఇతర ఎమ్మెల్యేలు ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఘన స్వాగతం పలికారు.
అనంతరం పుట్టపర్తి హిల్ హ్యూ స్టేడియంలో బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల్లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగం







పుట్టపర్తి, నవంబర్ 23 (అనంత ప్రభ)
పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా, భారతమాతకు మరియు సత్య సాయి బాబాకు ప్రణామాలు అర్పిస్తూ తన ప్రసంగాన్ని ఆరంభించారు.

ఈ పవిత్ర వేదికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, తిరుపతి గవర్నర్ శ్రీ ఇంద్రసేన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు మరియు సత్య సాయి సంస్థకు చెందిన నాయకులతో కలిసి పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.

తన చిన్ననాటి అనుభవాన్ని స్మరించుకుంటూ, 1964%-%65 మధ్య తన కుటుంబానికి సాయి బాబా ఆశీస్సులు అందాయని వివరించారు. తమిళమే తెలిసే తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి సాయి బాబా ఆశీస్సులు తీసుకురావడం, భగవాన్ యొక్క దైవిక శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. "ఇక్కడకు రావడం దైవానుగ్రహం లేకుండా సాధ్యం కాదు," అంటూ ఈ పవిత్రక్షేత్రాన్ని సందర్శించే అవకాశం వచ్చినందుకు కృతజ్ఞత వ్యక్తం చేశారు.

సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్య సాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తు సహాయ కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ పునరుద్ధరణలో మరియు చెన్నైకు నిరంతర తాగునీరు అందించడంలో సాయిబాబా చేసిన సేవలను గుర్తుచేశారు.

ప్రపంచం నేడు సంఘర్షణలు, ఒత్తిడితో నిండిన సమయంలో భగవాన్ బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమని వక్త స్పష్టం చేశారు. భగవాన్ మహాసమాధి తరువాత కూడా ఇక్కడికి వచ్చి సేవలో కొనసాగుతున్న భక్తులకు అభినందనలు తెలియజేశారు.

"సేవే మానవత్వాన్ని కలుపుతుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మన బాధ్యత," అని పేర్కొంటూ భగవాన్ వారసత్వాన్ని కేవలం మాటల్లో కాదు, సేవలో కొనసాగించాలని పిలుపునిచ్చారు. జై సాయి రామ్, జై హింద్, భారత్ మాతాకి జై అంటూ వక్త ప్రసంగాన్ని ముగించారు.






## కలగళ్ల భాస్కర్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరైన యువనేత ప్రణయ్ రెడ్డి



కూడేరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
కూడేరు మండలం కలగళ్ల గ్రామం కోమలి భాస్కర్ రెడ్డి నూతన గృహప్రవేశం ఆదివారం రోజున అనంతపురంలోని బళ్లారి బైపాస్ ఎస్టేట్ నందు కోమలి భాస్కర్ రెడ్డి నూతన గృహప్రవేశానికి ఆయన ఆహ్వానం మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువ నేత ప్రణయ్ రెడ్డి నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. ఆయన వెంట కూడేరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు

## తెదేపా నూతన గ్రామ కమిటీ ఎన్నిక



కూడేరు, నవంబర్ 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఆదివారం రోజున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సోదర సూచన మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగినది. కూడేరు మండలం, కూడేరు గ్రామ పంచాయితీ లో తెలుగుదేశం పార్టీ గ్రామకమిటి నిర్వహించడం జరిగింది.
గ్రామ కమిటీ అధ్యక్షుడి గా బొమ్మినేని శ్రీదర్ నాయుడు, ఉపాధ్యక్షులు గా గొల్ల లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి గా బత్తల శివప్రసాద్, కోశాధికారి గా గండి రామాంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## వివాహం కార్యక్రమంలో పాల్గొన్న బి.ఎన్ .భూతురాజు



గుడిబండ, నవంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం పట్టణంలో రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారి అన్న కుతురు వివాహం కార్యక్రమంలో పాల్గొన్నా మడకశిర నియోజకవర్గం గుడిబండ జడ్పిటిసి బి.ఎన్ .భూతురాజు

## జతిన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం



గుడిబండ, నవంబర్ 23 (అనంత ప్రభ)
అనంతపురం పట్టణంలో రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారి అన్న కుతురు వివాహం కార్యక్రమంలో పాల్గొన్నా మడకశిర నియోజకవర్గం గుడిబండ జడ్పిటిసి బి.ఎన్ .భూతురాజు

